


తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

గురువారం 29 ఫిబ్రవరి 2024 పేజీలు 8



ప్రతి అక్షరం - ప్రజల కోసం ప్రజాజ్యోతి తెలుగు దినపత్రిక

జర్నలిస్టులు కావలెను

మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...

ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.

- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పుడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.

www.prajajyothinews.com www.epaperprajajyothinews.com

సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305





# ఆ అధికారి మాకొద్దు

## సర్వేశాఖలో గందరగోళం

## జిల్లా అధికారికి అవగాహన కరువు

## అలకబూనిన సర్వేయర్లు

## పెరిగిన భూముల పంచాయతీలు



(నిజామాబాద్ - ప్రజాజ్యోతి ప్రతినిధి - ఎడ్ల సంజీవ్)

జిల్లా సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ శాఖ గతి తప్పడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.గత ప్రభుత్వం భూముల కొలతల్లో లోతైన అవగాహన లేని అధికారికి అదనపు బాధ్యతలు అప్పగించడమే ఇందుకు కారణంగా చెప్పుకోవచ్చు. జిల్లాలో ప్రధానంగా హద్దుల విషయంలో భూ వివాదాలు అధికం అవుతున్న నేపథ్యంలో సమర్థుడైన అధికారికి జిల్లాస్థాయి భాధ్యతలు అప్పగిస్తే ప్రజలకు ఉపశమనం లభించే అవకాశాలు ఉన్నాయి. అనేక మంది తమ భూములను సర్వే చేయాలని రెండు, మూడుసార్లు చలానాలు చెల్లిస్తూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినప్పటికీ జిల్లా అధికారి స్పందించక పోవడంతో విసిగి వేసారిన బోధన్ ప్రాంతానికి చెందిన ఓ బాధిత మహిళ ఇటీవల ప్రజావాణిలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఎదుటే ఆ అధికారిని నిలదీశారు.మూడు సార్లు సర్వే కోసం దరఖాస్తు చేసినా సర్వే చేయకుండా జాప్యం చేయడం ఏంటని ప్రశ్నించారు.అంతేగాక ఆ అధికారి ఆమ్యామ్యాల కోసమే సర్వే చేయడం లేదని ఆరోపించారు. ఇలా అనేక మంది బాధిత జనం తమ కష్టార్జీతమైన భూములను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తూ తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.గ్రౌండ్ నాలెడ్జ్ లేని ఆ అధికారిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సైతం కొనసాగించడం పై అనుమానాలు రేకెత్తుతున్నాయి.

### ముక్కు విరుస్తున్న సర్వేయర్లు

ఆ అధికారి ఓ ప్రైవేటు సర్వేయర్ ను తన అనుచరునిగా నియమించుకొని వసూళ్లకు పాల్పడుతున్నట్లు తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. జిల్లా

మిగతా 2లో..

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఏదగాలి

## యం.పి.డి.ఓ. లక్ష్మీప్రసాద్

సిరికొండ, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్

విద్యార్థులలో చిన్నప్పటి నుండి ప్రతి అంశం పట్ల పట్టు సాధించాలని, పరిశీలన ప్రయోగాత్మంగా ఋజువ్వయేది శాస్త్రీయత అవుతుందని విద్యార్థులు సి.వి. రామన్ స్ఫూర్తితో శాస్త్రవేత్తలుగా ఎదగాలని మండల అభివృద్ధి అధికారి లక్ష్మీప్రసాద్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి యం.పి.డి.ఓ. లక్ష్మీప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా తొలి భారత శాస్త్రవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత, సర్.సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలనలంకరించి




నివాళులర్పించనైనది. పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యం.పి.డి.ఓ. మాట్లాడుతూ.... ఆధునిక ప్రపంచంలో, శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన రంగాలలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులలో సైన్స్ దే ప్రధాన పాత్ర ఉందన్నారు. అనాగరిక ప్రపంచం నుండి నేటి నాగరిక ప్రపంచం వరకు పుణీతమైన ఆవిష్కరణాలకు మానవ సమాజ వికాసానికి సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. మద్రాసు రాష్ట్రంలో పుట్టిన సి.వి. రామన్ విజ్ఞానశాస్త్రం పట్ల తనకు గల జిజ్ఞాస, అపార పరిజ్ఞానం 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరించేలా చేసి ప్రపంచ దేశాల సరసన మన దేశ ఖ్యాతిని ఇమిడింప చేసేలా చేసిందన్నారు. విద్యార్థుల సైన్స్ వటాలు వారిలో ఉన్న




# నిజామాబాద్ జిల్లాకు వ్యవసాయ డిగ్రీ కళాశాల మంజూరు

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28:

తెలంగాణ విశ్వవిద్యాలయలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు తెలంగాణ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి సంఘం మరియు నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా NSUI ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి సంఘం అధ్యక్షులు డాక్టర్ పుప్పాల రవి మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాకు వ్యవసాయ డిగ్రీ కళాశాల మంజూరు చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా గతంలో మాజీ మంత్రి శ్రీ

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

(మొదటిపేజీ తరువాయి..)
ప్రతిభను చిత్రిస్తున్నాయని, పోటీతత్వంను పెంపొందిస్తే భవిష్యత్తులో మరింతగా రాణించి వారు ఎంచుకున్న లక్ష్యాలలో విజేతలవుతారన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయనైనది. ఈ సందర్భంగా సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిరికొండ మండలంలో పని చేస్తూ ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్న మండల అభివృద్ధి అధికారి లక్ష్మీప్రసాద్, వందిమడుగు ఎ.యన్.యం. తారా, పెద్ద వాల్గొట్ పంచాయతి కార్యదర్శి గంగాధర్లను ఘణంగా సత్కరించనైనది. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ %ఇ% గైడ్స్ రాష్ట్రప్రతినిది కె. సాల్మన్, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారయణ మరియు పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొననైనది.

# నిజామాబాద్ జిల్లాకు వ్యవసాయ డిగ్రీ కళాశాల మంజూరు

(మొదటిపేజీ తరువాయి..)
మాండవ వెంకటేశ్వరరావు గారి విజ్ఞప్తి మేరకు రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు స్పందిస్తూ నిజామాబాద్, నల్గొండ జిల్లాకు వ్యవసాయ డిగ్రీ కళాశాలను మంజూరు చేసినట్లు ప్రకటించారు. దీనితో నిజామాబాద్ జిల్లా వాస్తవ్యుల యొక్క దశాబ్దాల కోరిక నెరవేరినట్లు అయింది. దీనికోసం గత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. నిజమాబాద్ ప్రజల కోరికలు నిర్వీర్యం అయ్యాయి. ఇది గమనించిన మాజీ మంత్రి ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి గారు చొరవ తీసుకొని తమ తమ ప్రయత్నాలు ముమ్మరం చేయగాఇది గమనించిన మాజీ మంత్రి ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి గారు చొరవ తీసుకొని తమ తమ ప్రయత్నాలు ముమ్మరం చేయగా, ఏనుగు రవీందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రూరల్ నిజామాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు దీని వెనుక కృషిచేసిన ప్రముఖులుగా ఉన్నారు. గత బడ్జెట్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీల అభివృద్ధికి 500 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. దీనికి ప్రత్యేకంగా చొరవ తీసుకొని మన యూనివర్సిటీ కి కూడా 50 కోట్ల నిధులు మంజూరు చేసినటువంటి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి గారు కృషి ఎంతైనా ఉంది. నిజామాబాద్ జిల్లా వాసుల కలలు నెరవేర్చినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ NSUI అధ్యక్షుడు కొమిర శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి రాజేందర్, నిజాంబాద్ తెలంగాణ ఉద్యమకారుల సంఘ అధ్యక్షులు తర్ల లక్ష్మణ్, విద్యార్థులు వినయ్, భాస్కర్, బాలాజీ, అలియాస్ తదితరులు అధిక మొత్తంలో పాల్గొనడం జరిగింది.

# ఆ అధికారి మాకొద్దు

(మొదటిపేజీ తరువాయి..)
వ్యాప్తంగా ఇప్పటివరకు ఆయన చేసిన భూముల కొలతలకు ఆ వ్యక్తిని వెంటబెట్టుకొని వెళ్లి తూతూ మంత్రంగా సర్వే పూర్తి చేసినట్లు తెలుస్తోంది. గతంలో జిల్లాస్థాయి అధికారి సర్వే చేసే సమయంలో ఆయా మండలాలకు సంబంధించిన మండల సర్వేయర్లు ఆయన వెంట ఉండేవారు. అయితే ఇంచార్జి అధికారి అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ పంచనామా రిపోర్టు ఇచ్చేందుకు 10 నుంచి 20 వేల వరకు వసూలు చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఈ తతంగాన్ని గమనిస్తున్న మండల సర్వేయర్లు నోరెళ్ల బెడుతున్నారు. ఇలాంటి అధికారిని తమ సర్వీసులో చూడలేదని... ఆ అధికారి మాకొద్దంటూ అనేకమంది సర్వేయర్లు బాహాటంగానే చెప్పుకోవడం విశేషం.



## తికమక పెడుతూ తిరకాసులు

భూముల సర్వే కోసం భాదితులు నిరీక్షిస్తున్న తరుణంలో ఆ అధికారి కొర్రీలు పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సర్వే చేయాల్సిన భూమి హద్దులు చూపించకుండా, చుట్టూ ఉన్న భూముల యజమానులు సర్వే కోసం దరఖాస్తు చేయకపోయినా వారి భూముల హద్దులు చూపిస్తూ కొత్త వివాదాలకు తెర లేపారు. ఇదేంటని ప్రశ్నిస్తే చుట్టూ ఉన్న పాయింట్లు గుర్తిస్తేనే మీ భూమి హద్దులు నిర్ణయించ వచ్చని చెబుతూ దాట వేస్తున్నారు.ఆ తర్వాత అసలు భూమి హద్దులు నిర్ణయించకుండా తిరకాసు పెట్టడంలో ఆయన సిద్ధహస్తునిగా గుర్తింపు పొందారు. మరికొన్ని సందర్భాల్లో లేని రికార్డులను ఉన్నట్లు చూపిస్తూ భూ యాజమానుల మధ్య గొడవలు సృష్టిస్తున్నట్లు తెలిసింది. ఈ అధికారి ప్రవర్తనతో భూమి హద్దుల విషయంలో జనం కొట్టుకు చచ్చినా అతిశయోక్తి కాదని ఆ శాఖలో చర్చ జరుగుతోంది. ఈ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తేనే భూ వివాదాలు సద్దుమని గేలా ఉంది.

## రెగ్యులర్ పోస్టు కోసం పైరవీలు

ఓవైపు జిల్లా వాసులు, మరోవైపు ఆ శాఖ సిబ్బంది ఆ అధికారి తీరుతో విసిగి పోతున్నారు. అయితే ప్రభుత్వం పోలీస్, రెవిన్యూతో పాటు ఇతర శాఖల్లో బదిలీలు చేపట్టింది. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలోనూ బదిలీలు చేపడుతుందని అందరూ భావించగా, ఆ అధికారి తనదైన శైలిలో చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. ప్రజా ప్రతినిధుల జోలికి వెళ్తే బండారం బయట పడుతుందనే ఉద్దేశంతో కొత్త తరహాలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఉన్నత అధికారులను మచ్చిక చేసుకుని బదిలీ కాకుండా నిలుపుదల చేసుకునే పనిలో పడ్డట్లు సమాచారం. నిత్యం కాసులు కురిపిస్తున్న ఈ కుర్చీని వదులుకునేందుకు ఆయన విముఖత వ్యక్తం చేస్తూ సర్వే భవన్, సిసిఎల్ఏ లో పైరవీలు వేగవంతం చేశారు. ఇది ఇలానే కొనసాగితే భూములను నమ్ముకున్న ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ శాఖలో పలువురు అధికారులు 9ఏళ్లుగా బదిలీలకు నోచుకోక పోవడం కొసమెరుపు.

# దోమకొండఎంపిడివో గా రమేష్ బాధ్యతల స్వీకరణ



**కామారెడ్డి, ఫిబ్రవరి 28, (ప్రజా జ్యోతి ) :**
కామారెడ్డి జిల్లా దోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీడీవో గా పెద్దపల్లి జిల్లా నుండి బదిలీ పై వచ్చిన ఎంపీడీవో ఐ.రమేష్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బుధవారం భాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంపీడీవో గా విధులు నిర్వహించిన ఏ.తిరుపతి నూతన ఎంపీడీవో కు భాద్యతలు అప్పగించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపిడివో ఐ.రమేష్, ఎంపివొ తిరుపతి , పర్యవేక్షకులు యుగంధర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర ను పరిశీలించిన జడ్పీటిసి తీగల తిరుమల గౌడ్



**కామారెడ్డి,ఫిబ్రవరి 28,(ప్రజా జ్యోతి )**
కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో బుధవారం సైన్స్ ఫెయిర్ ను దోమకొండ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ పరిశీలించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలను ప్రదర్శించారని హెచ్ఎం శరత్ కుమార్ తెలిపారు . విద్యార్థులు వివిధ రకాల ప్రయోగాలను ప్రదర్శించి వాటి గురించి వివరించారు. కార్యక్రమంలో సీతారాం మధు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బోధన్ మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశం

**బోధన్,28 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి ) :**
బోధన్ మున్సిపల్ వార్షిక బడ్జెట్ ఆమోదం పొందింది. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ తూము పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన 2024-25 సంవత్సర వార్షిక బడ్జెట్ సమావేశంలో ఆదాయం మొత్తం 23కోట్ల50లక్షలు రూపాయలు, వ్యయం 23కోట్ల 45లక్షలు గా అంచనా వేయడం జరిగింది. మిగులు 5లక్షలు. సాధారణ నిధులు అంచనా ఆదాయం 14 కోట్ల 25లక్షలు, ప్లాన్ గ్రాంట్, నాన్ ప్లాన్ గ్రాంట్ 8కోట్లు, డిపాజిట్, లోన్ ద్వారా 70లక్షల ఆదాయం. పారిశుధ్య కార్మికుల జీతాలు 7 కోట్లు, నిర్వహణ వ్యయం కోటి 81 లక్షలు, గ్రీన్ బడ్జెట్ కోటి 42 లక్షలు, తప్పనిసరిగా వ్యయం 67 లక్షలు, నిర్వహణ వ్యయం కోటి 83 లక్షలు గా అంచనా వేయడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ వెంకట నారాయణ, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.




# గ్రూప్స్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**కామారెడ్డి, ఫిబ్రవరి 28, (ప్రజా జ్యోతి )**
తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారు నిర్వహిస్తున్న బ్యాంకింగ్. RRB, SSC ఎక్సమ్స్ కొరకు (2) బ్యాచ్ (5) నెలలు ఉచిత రెసిడెన్షియల్ ఫౌండేషన్ కోర్సు కోచింగ్ నిజామాబాద్ జిల్లా కేంద్రములో గల తెలంగాణ షెడ్యూల్డు కులముల స్టడీ సర్కిల్ బ్రాంచిలలో 18-03-2024 17-08-2024 వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ , జనరల్/ప్రొఫెషనల్ డిగ్రీ కలిగిన 100 మంది అభ్యర్థులకు ఆన్లైన్ విధానంలో www.tsstudycircle.com.in లో 23-02-2024 నుంచి 06-03- 2024 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. దరఖాస్తుల ప్రక్రియ ముగించిన తర్వాత అభ్యర్థులు ఎంపిక కోసం ప్రవేశ పరీక్ష జిల్లా కేంద్రంలో 10.03.2024 ఉదయం 11.00 నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు నిర్వహిస్తారు.గతములో తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి (5) నెలల రెగ్యులర్ ఫౌండేషన్ కోర్సు మరియు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, హైదరాబాద్ వారు నిర్వహించిన సివిల్ సర్వీసెస్ కొరకు శిక్షణ పొందిన వారు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోనుటకు అర్హులు కారు. ఈ విషయమును గమనించి నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ. జనరల్/ ప్రొఫెషనల్ డిగ్రీ కలిగిన అభ్యర్థులు యువతి / యువకులు ఇట్టి అవకాశమును వినియోగించుకోగలరని కోరనైనది. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రజిత తెలిపారుద.

# కాంగ్రెస్ పార్టీ జెండాను కూల్చివేసిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి

**రుద్రూర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ జెండాను కూల్చివేసిన వారిపై వెంటనే చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్బర్ నగర్ గ్రామంలో మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ జెండాను కూల్చివేసి, పార్టీ జెండాను కొద్ది దూరంలో రోడ్డు పక్కన పారవేయడం జరిగిందని అన్నారు. అదేవిధం గా అక్కడ ఏర్పాటు చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలు సైతం చించి వేశారన్నారు. మొన్న కోటగిరిలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణలో భాగంగా అక్బర్ నగర్ గ్రామంలో తుమ్మల నాగేశ్వర్ రావు, ఏనుగు రవీందర్





రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యం లో జెండాను ఆవిష్కరించారు. ఇది చూసి ఓర్వలేక కొంతమంది వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ జెండాను కూల్చివేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాను కూల్చివేసిన వ్యక్తుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రుద్రూర్ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, సీనియర్ నాయకు లు రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, పార్వతి ప్రవీణ్, రవి, కర్ర అశోక్, నిస్సార్, సురేష్ బాబు, లాల్ మొహమ్మద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**రుద్రూర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) :**

రుద్రూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ ను ప్రారంభించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నడిపింటి నగేష్, ఓబిసి జిల్లా కార్యదర్శి పట్ల సురేష్, ఎంపిటిసి అనిల్ పటేల్, ఎస్. కే. గౌస్, కిసాన్ మోర్చ అధ్యక్షులు అడప సాయిలు, ఓబిసి అధ్యక్షులు కర్ర అశోక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ కార్తిక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ హనుమాన్ మందిర్ లో నూతన నవగ్రహ విగ్రహ ప్రతిష్టన మహోత్సవం



**బోధన్ ఫిబ్రవరి 28(ప్రజా జ్యోతి).**

బోధన్ పట్టణంలోని పెద్ద హనుమ మందిరంలో బుధవారం రోజునూతన ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి భక్తులు పాల్గొని యజ్ఞం హోమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు ప్రవీణ్ మహారాజ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని మరియు గురువారం రోజు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు భక్తులకు పూజా కార్యక్రమం అనంతరం అన్న ప్రసాద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు . బుధవారం గురువారం హనుమాన్ మందిరంలో ఈ కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## నారాయణ స్కూల్ ,షిర్డీ సాయి మహిళా కాలేజీ,పై తు తూ మంత్రాంగం విచారణ చేయకుండా పూర్తి గా విచారణ చేసి గుర్తింపు రద్దు చేయాలి..

*అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య జిల్లా కన్వీనర్ ఎండీ మోసిన్*

**బోధన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28:**

బోధన్ పట్టణంలో గంజ్ రోడ్ నారాయణ స్కూల్, షిరిడి సాయి మహిళా జూనియర్ కళాశాల డైరెక్టర్" మ్యాడ్"డ్యాన్సర్ సుబ్బారావు గారు గత వారం రోజులు నుండి సోషల్ మీడియా, వాట్సాప్ లో డాన్స్ వీడియో సుబ్బారావు గారు వైరల్ చేస్తూ ఆయన చేసిన డాన్స్ చాలా గొప్ప గా చేసినట్టు ప్రతి ఒక్కరికీ ఆయన వీడియో పంపారు ..ఈ వీడియో చూసిన తర్వాత అఖిలా భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య Aifds జిల్లా కన్వీనర్ ఎండీ మోసిన్ మూడు రోజులు గా నిరసన కార్యక్రమాలు చేపడతాం .ఈ



రోజు బోధన్ meo గారుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తు తూ మంత్రంగా విచారణ చేయకుండా పూర్తి గా విచారణ జరిపి నారాయణ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి.స్కూల్ పైన విద్యరి సంఘాలు ఎన్నో సార్లు వినతు పాత్రలు ఇచ్చిన విద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి అన్నారు.

## శాస్త్రీయ ఆలోచనలతో విజ్ఞానాన్ని పెంపొందిచవచ్చు

**సిరికొండ, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**

శాస్త్రీయ ఆలోచనలతో విద్యార్థులలో విజ్ఞానాన్ని పెంపొందివచ్చని ప్రిన్సిపాల్ సునీత అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ సునీత హాజరై ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత సివి రామన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం సైన్స్ ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ పరికరాలను పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ..... ఆధునిక ప్రపంచంలో శాస్త్ర సాంకేతికత సైన్స్ తో ముడిపడి ఉన్నదని



తెలిపారు. విద్యార్థులలో నిక్షిప్తమైన ప్రతిభను వెలికి తీయడానికి, వినూత్న ఆలోచనలను రేకెత్తించడంలో సైన్స్ పాత్ర ప్రధానమైనదని అన్నారు.జీవ పరిణామంలోని పరిణామమనేది సమస్త ప్రపంచ మానవాళి ఎదుగుదలకు నాందిఅని అన్నారు. సైన్స్ ద్వారా మూఢనమ్మకాలు, సాంఘిక దురాచారాలు, అశాస్త్రీయత భావాలను రూపమాపడంలో విద్యావంతులు కీలక పాత్ర పోషించాలని కోరారు.

విద్యార్థులు స్వయంగా తయారు చేసి ప్రదర్శించిన వివిధ సైన్స్ నమూనాలు, ప్రత్యేకించి వ్యవసాయ ఆధారిత పనిముట్ల సాధనాలు ఎంతగానో ఆకర్షణీయంగా ఉన్నాయని కొనియాడారు. రేపటి సమాజ నిర్మాణంలో భాగస్వాములైన నేటి బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న సైన్స్ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. విద్యార్థులకు ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజిత, ప్రశాంత్,జమున,లలిత , ఔట్ సోర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన ఆంధ్రనగర్ ముస్లిం కమిటీ నాయకులు

**(నందిపేట్, ప్రజాజ్యోతి)**

ఆర్మూర్ నియోజకవర్గ ఎం ఎల్ ఏ పైడి రాకేష్ రెడ్డిని బుధవారం నందిపేట్ మండలము లోని ఆంధ్రనగర్ ముస్లిం కమిటీ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో అంకాపూర్ వెళ్లి అభివృద్ధి పనులకు నిధులు



కేటాయించాలని కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆంధ్ర నగర్ ఖబ్రస్తాన్ కు వెళ్లే రోడ్డు నిర్మాణం కొరకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని మాట ఇచ్చారు. కుల మతా, పార్టీ జెండాలకు అతీతంగా అందరి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఖజ, ఖాలీల్, బుజ్జ, అల్లాహబక్ష, మౌలాలి తదితరులు వెళ్లారు.

## వైస్ ఎంపీపీ కూతురి వివాహంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే



**సిరికొండ,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**

మండలంలోని రావుట్ల గ్రామానికి చెందిన తోట రాజ గంగయ్య మండల పరిషత్ ఉపాధ్యక్షులు కుమార్తె వివాహానికి బుధవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాజీ ఎమ్మెల్యే టి ఎస్ ఆర్ టి సి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాజీ ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నారా బోయిన శ్రీనివాస్, జెడ్పిటిసి మాన్సింగ్ నాయక్, జిల్లా జాగృతి కన్వీనర్ మల్లెల సాయి చరణ్, మాలవత్ రాజేందర్, మాజీ సర్పంచులు ధర్పల్లి ఎంపీపీ భర్త నల్ల హనుమంత్ రెడ్డి, రాజు పాల్ రెడ్డి, జి ఆర్ కిషోర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే



**సిరికొండ,ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**

ఇటీవల మండల కేంద్రానికి చెందిన కంచెట్టి బాబురావు చాకలి కిషన్ తమ్ముడు లు ప్రమాదవశాత్తు మరణించడంతో బుధవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాజీ ఎమ్మెల్యే మాజీ టీఎస్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాజీ ఎమ్మెల్సీ వి గంగాధర్ గౌడ్ లు వారి కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు టిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తప్పకుండా వారిని ఆదుకుంటామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, స్థానిక ఎంపీపీ భర్త రాజేందర్, జెడ్పిటిసి మాన్సింగ్ నాయక్, జాగృతి జిల్లా కన్వీనర్ మల్లెల సాయి చరణ్, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామాలయం 8వ వార్షికోత్సవం

**సిరికొండ, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**



మండలంలోని తాళ్ల రామడుగు గ్రామంలో నిర్మించిన రామాలయం ఏడు వసంతాలు పూర్తి చేసుకుని ఎనిమిదో సంవత్సరంలో అడుగిడుతుండడంతో రామాలయ శాశ్వత కమిటీ చైర్మన్ బచ్చు పురుషోత్తం గుప్త దంపతులు ఆలయ ప్రాంగణంలో సీతారాముల వారికి అభిషేకం చేశారు. అదేవిధంగా యజ్ఞం పూర్తిచేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.... ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎనిమిదో సంవత్సరంలో అడిగిడుతున్న సందర్భంగా ఎనిమిదో వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాములోరి కృపకు పాత్రులు అయ్యారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**రుద్రూర్, ఫిబ్రవరి 28 (ప్రజా జ్యోతి):**
ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్ లలో ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం సాయంత్రం సమయంలో కూడా ట్రాక్టర్ లలో ఇసుక తరలిస్తుండగా రుద్రూర్ ఎస్సై మహేందర్ ఇసుక ట్రాక్టర్ ను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా మొరం, ఇసుక తరలించినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఎస్సై మహేందర్ తెలిపారు.

# వినయ్ రెడ్డీ అధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ లో చేరిక



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 28**
ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్ రెడ్డీ అధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ లో చేరడం జరిగింది.మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు రసం మురళి సొసైటీ డైరెక్టర్,మండల మున్నూరు కాపు అధ్యక్షులు,దన్ కాంత్,సొసైటీ డైరెక్టర్,రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీ,తుక్కం రాములు,విడిసి అధ్యక్షులు,బొర్ర రాజేశ్వర్,ట్రాక్టర్ యూనియన్ లీడర్,నల్ల రాజారెడ్డి వీడిసి వైస్ ప్రెసిడెంట్, దేవరీ గంగాధర్ రైతు సమితి డైరెక్టర్,మమ్మాయి గంగాధర్ వార్డు మెంబర్,వెంకటేష్ గౌడ్ డిపో మెంబర్,మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవిప్రకాష్ గ్రామ అధ్యక్షులు కోలుకొండ రమేష్,సీనియర్ నాయకులు కొంతమ్ పెద్దన్న,శ్రీనివాస్ గౌడ్,మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యూ హరిజోన్ లో సైన్స్ డే - స్పోర్ట్స్ డే

**ముప్కాల్ ,ప్రజాజ్యోతి,:**
మండలంలోని న్యూ హరిజోన్స్ పాఠశాలలో బుధవారం రోజు సైన్స్ డే మరియు స్పోర్ట్స్ మీట్ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రయోగాలు చేసి వాటి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కబడ్డీ నేషనల్ ప్లేయర్ గంగాధర్, చైతన్య సంఘం అధ్యక్షులు అంజయ్య, రిటైర్డ్ పి.జి. హేడ్మాస్టర్ పుష్పనాథ్, పాఠశాల కరస్పాండెంట్ భూస రత్నాకర్,ప్రిన్సిపాల్ చంద్ర విలాస్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కోటగిరి, ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి.**
కోటగిరి పోతంగల్ కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో కోటగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్, పుప్పల శంకర్ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతూ గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ ను ప్రారంభించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు ఇప్పటివరకు నాలుగు పథకాలు అమలు చేశామన్నారు మిగతా రెండు పథకాలు కూడా త్వరలో అమలుపరిచేందుకు సిద్ధమవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆదుకుంటుందన్నారు. ఈ



కార్యక్రమంలో పొతంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ గంధపు పవన్, ఎంపీటీసీ కేశ వీరేశం , రామిరెడ్డి, రాములు, కోటగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లేపల్లి శ్రీనివాస్, ఎంపిటిసి కొట్టం మనోహర్, విట్టల్, ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వివేకానంద హైస్కూల్లో జాతీయ సైన్స్ డే

**కోటగిరి / ఫిబ్రవరి 28, ప్రజా జ్యోతి.**
కోటగిరి మండల కేంద్రంలో శ్రీ వివేకానంద హై స్కూల్ లో జాతీయ సైన్స్ డే ని పురస్కరించుకొని బుధవారం విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ఆకృతులను, క్విజ్, సైన్స్ ఫెయిర్, డ్రాయింగ్, సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు రజిని శ్రీనివాస రావు మాట్లాడుతూ పిల్లల్లోవివిధ శాస్త్ర సాంకేతిక పరిశోధనలకు సంబంధించి విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీయడం పై నేషనల్ సైన్స్ డే యొక్క ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. పలు విభాగాల్లో ప్రతిభాపాటవాలు చూపిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర



మంలో పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ శివ శ్రీనివాసరావు, హనుమంతరావు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ ,విద్యార్థులు పాఠశాల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు, పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి, ఫిబ్రవరి 28, ,ప్రజాజ్యోతి**
కామారెడ్డి పట్టణంలోని శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాలలోని ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. పరీక్ష కేంద్రం లోని వసతులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అధికారులను అడిగారు. పరీక్షలు సజావుగా నడిచే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# చదువుకున్నవారే సైబర్ నేరాల బారిన పడుతున్నారు : క్రైమ్ డిఎస్పి శ్రీనివాస్

**కామారెడ్డి, ఫిబ్రవరి 28 , ,ప్రజాజ్యోతి**
చదువుకున్న వ్యక్తులు సైబర్ నేరాల బారిన పడుతున్నారని, ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంపొందించుకోవాలని క్రైమ్ డిఎస్పి శ్రీనివాస్ అన్నారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు డిజిటల్ లావాదేవీలు, పొదుపు, మ్యూచువల్ ఫండ్స్, సైబర్ నేరాలు, ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కష్టపడి సంపాదిస్తే డబ్బు విలువ తెలుస్తుందని, సరైన మార్గంలో పొదుపుగా ఖర్చు పెట్టాలని సూచించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్, లీడ్ బ్యాంకు ఎల్డీఎం సుదీర్ భార్గవ్, అధికారులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా సాగుతున్న శ్రీ అపురూప వెంకటేశ్వర స్వామి మహోత్సవాలు



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 28**
మాక్లూర్ మండలం మామిడిపల్లి శివారులో గల శ్రీ అపురూప వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 7వ,రోజు ఘనంగా కొనసాగాయి.ఇందులో భాగంగా మూర్తి కుంభ ఆరాధన, సర్వ విధ శాంతికి దుష్ట ప్రయోగ నివారణకై శ్రీ సుదర్శన నరసింహ ఈష్టి,పంచ సూక్త హెూమం,పూర్ణహుతి నివేదన, మంగళా శాసనం,సాయంకాల సమయంలో శ్రీ విష్ణు సహస్ర నామా స్తోత్రపారయణం, యగశాలర్చనలు, గజ వాహనము,ప్రణయ కలమహెూత్సవం,బలిహారణ నీరజనం వంటి కార్యక్రమాలు కొనసాగాయి. మధ్యాహ్నం సమయంలో అన్నదాన కార్యక్రమం కొనసాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నరు. మధ్యాహ్నం గంటల నుండి పౌరాణిక నృత్య ప్రదర్శనలు జరిగాయి.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అమృత లత,ప్రభ దేవి,రమదేవి, శ్రీనివాస్ రెడ్డి,రమణ రెడ్డి, స్థానికులు,తదితరులు, పాల్గొన్నారు

# మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్ దినోత్సవం.




**కోటగిరి, ఫిబ్రవరి28, ప్రజా జ్యోతి.**
కోటగిరి మండలంలోని మేరు సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద టైలర్ దినోత్సవ పురస్కరించుకొని మేరు కుల గురువు శ్రీ సంపత్ నాందేవ్ మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి టైలర్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో మార్కెట్లో రెడీమేడ్ దుస్తులు రావడంతో మా కులవృత్తికి జీవనోపాధి లేకుండా టైలర్ వృత్తి కనుమరుగైపోతుందని అన్నారు ఈ సందర్భంగా తెలియజేశారు మాకు జీవనోపాధి కొరకు ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కులవృత్తులకు పథకాలు అందజేసి మేరు కులస్తులను ముందుకు తీసుకువెళ్లి జీవనోపాధి, పెన్షన్ విధానం కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో పోశెట్టి ,లక్ష్మణ్, కోటగిరి మండలం మేరు కులస్తులు పాల్గొన్నారు.

## ఏటీఎంలో చోరీకి విఫల యత్నం

**నవీపేట ,ప్రజాజ్యోతి , ఫిబ్రవరి –28 .**
నవీపేట మండల కేంద్రంలోని ఎస్ .బి .ఐ .బ్యాంక్ భవనం లోని ఏటీఎం లో బుధవారం తెల్లవారు జామున గుర్తు తెలియని దుండగులు చోరీకి విఫల యత్నం చేశారు . పోలీస్ స్టేషన్ కు ఎదురుగా కూతవేటు దూరంలోనే ఈ సంఘటన జరగడం విశేషం . పోలీసుల వివరణ ప్రకారం ఇద్దరు దుండగులు ఏటీఎం లోకి ప్రవేశించి మిషన్ ను తెరిచే ప్రయత్నం చేయగా అలారం మ్రోగింది . దాంతొ దుండగులు పరారుకాక తప్పలేదు ..అలారం శబ్దం సమీపంలోని పోలీసులకు వినిపించడం తో హుటా వు టీనా ఏటీఎం కు చేరుకున్నారు . సీసీ ఫుటేజీని సిఐ సతీశ్ ,ఎస్ .ఐ .యాదగిరి పరిశీలించగా ఇద్దరు దుండగులు చోరీ ప్రయత్నం చేసినట్లు వెల్లడయింది . దుండగుల వేలిముద్రల గుర్తులను సేకరించారు . కెసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సిఐ తెలిపారు .